# ఆచరించేది ఇతర మతం.. అపనిందలు, అసత్యప్రచారం మాత్రం టీటీడీపైనా? : మాజీమంత్రి ప్రత్తిపాటి

**- తాడేపల్లి ఆదేశాలతోనే నాస్తికుడైన భూమనకు ఉన్నపళంగాటీటీడీపై, గోవులపై ప్రేమ ఉప్పొంగింది : ప్రత్తిపాటి.**

**- పవిత్రమైన టీటీడీని తమస్వార్థ రాజకీయాలకు బలిచేసి, ప్రశాంతమైన రాష్ట్రంలో విధ్వంసరచన చేయాలన్నదే జగన్ .. వైసీపీనేతల పన్నాగం : ప్రత్తిపాటి**



పల్నాడు బ్యూరో
జనసముద్రం న్యూస్, ఏప్రిల్13.

ఎక్కడో చనిపోయిన గోవుల ఫోటోలతో టీటీడీని, హింధూధర్మాన్ని అన్యమతస్తుడైన భూమన కరుణాకర్ రెడ్డి బదనాం చేస్తున్నాడని, తాడేపల్లి ఆదేశాలతోనే నాస్తికుడైన భూమనలో ఉన్నపళంగా టీటీడీప్రతిష్టపై, గోవులపై వాత్సల్యం, ప్రేమ ఉప్పొంగాయని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్పష్టంచేశారు. నిన్నటివరకు తమస్వార్థ రాజకీయాల కోసం శవాల్ని వెతుకున్న వైసీపీనేతలు,నేడుహిందూధర్మంపై విషంకక్కేందుకు, రాష్ట్రంలో విద్వేషాలు రేపేందుకు గోమరణాల్ని రాజకీయం చేస్తున్నారని ప్రత్తిపాటి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

" పరమ పవిత్రమైన తిరుమల లడ్డూని మున్సిపల్ ఎన్నికల్లోలబ్ధిపొందేందుకుఓట్లకోసంపంచిపెట్టినప్పు డు భూమనకు టీటీడీ ప్రతిష్ట గుర్తురాలేదా? కలియుగదైవంశ్రీవేంకటేశ్వరస్వామిని ఉద్దేశించి... వేంకటేశ్వరుడు కేవలం నల్లరాయి.. దాన్ని పెకిలించివేస్తే మాత్రం తప్పేమిటని తూలనాడిన భూమన, నేడు జరగని దాన్ని జరిగినట్టుగా ప్రచారంచేస్తూ గోమరణాలతో లబ్ధి పొందే ప్రయత్నం చేయడం సిగ్గుచేటు కాదా? అని దుయ్యబట్టారు. జగన్ పాలనలో రథాలు తగలబడ్డా, విగ్రహాలు నరికివేయబడ్డా, ఆలయాలు కూల్చబడ్డా ఆఖరికి సాదాసీదా గుడులు మొదలు, ప్రసిద్ధ క్షేత్రాల్లో నిధులు సొంతపార్టీవారే స్వాహా చేసినా తెరవని నోళ్లు నేడు మత విద్వేషాలకోసం ఆవురవురంటూ తెరుచుకోవడం స్వార్థ, విద్వేష రాజకీయ రగడం కోసం కాదా? భూమన, ఆయన కుటుంబం ఆచరించేది, విశ్వసించేది ఇతర మతం.. మరి ఆపనిందలు, అసత్యప్రచారం టీటీడీపై, హిందూధర్మంపై ఎందుకు భూమనా? తనకుమార్తె నీహారెడ్డి పెళ్లిని ఇతర మత పద్ధతిలో భూమన జరిపించింది వాస్తవం కాదా? తన అవినీతి, అక్రమార్జన కోసం ఛైర్మన్ గా ఉన్నప్పుడు టీటీడీ సొమ్మును భూమన దారిమళ్లించలేదా? తాను ఛైర్మన్ గా ఉన్నప్పుడు తిరుమల కొండపై అన్యమతప్రచారాన్ని ప్రోత్సహించలేదా? ఏడు కొండలను, 5 కొండలుగా మార్చే కుట్రలకు తెరలేపింది భూమన కాదా? తాను చేసిన తప్పుల్ని, అపచారాల్ని కప్పిపుచ్చుకోవడానికి, తనమనిషి హరినాథ్ రెడ్డిపై ఉన్న అభిమానంతోనే భూమన పనిగట్టుకొని మరీ తిరుమలపై, గోశాలపై విషం చిమ్ముతున్నాడనేది కాదనలేని సత్యం. టీటీడీ గోశాలకు నిత్యం వచ్చే వేలాది భక్తులకు కనిపించని గోమరణాలు భూమనకే కనిపించడం జగన్మాయ కాదా? టీటీడీ గోశాలలో 100 ఆవులు చనిపోయాయనే భూమన, వైసీపీనేతల ప్రచారమంతా అసత్యం...అభూతకల్పనే. ఎక్కడో మరణించిన గోవుల ఫోటోలు టీటీడీ గోశాలవని నమ్మించేందుకు భూమన చేస్తున్న ప్రయత్నాలు చిన్నపిల్లల కుప్పిగంతుల్ని తలపిస్తున్నాయి. నిన్నటివరకు శవాలతో రాజకీయం చేసిన వైసీపీనేతలు... ఇప్పుడు పవిత్రమైన గోవుని వాడుకుంటున్నారు. పవిత్రమైన టీటీడీని తమస్వార్థ రాజకీయాలకు బలిచేసి, ప్రశాంతమైన రాష్ట్రంలో విధ్వంసరచన చేయాలన్నదే జగన్ .. వైసీపీనేతల పన్నాగం." అని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కండ్లకుంట ఏ. పి.మోడల్ స్కూల్ & జూనియర్ కాలేజ్, విద్యార్థుల విజయ ప్రభంజనం, మట్టిలో మాణిక్యాలు







జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 13, వెల్దుర్తి.
శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో వెల్దుర్తి మండలం లోని కండ్లకుంట మోడల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు గర్వపడే ఫలితాలతో మెరిశారు అని ప్రిన్సిపాల్ గాలంకి సుమంత్ చెప్పారు.

ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో
1) జి. స్వాతి 975/1000
2) ఎస్. అనిల్ కుమార్ -937/1000
3) వై. మహాలక్ష్మి 905/1000
సి ఈ సి ద్వితీయ సంవత్సరంలో
1) వై.యతిష -913/100
ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో
1)టి. మోహన్ కుమార్ -453/470
2) ఎస్. గాయత్రి- 444/470
3) టి.ఎల్. ప్రత్యూష-420/470.
సీఈసీ ప్రథమ సంవత్సరంలో
1) సిహెచ్.వైకె. భగవాని 405/500
కాలేజీ మొత్తం మీద
ప్రథమ సంవత్సరంలో- 54%,
ఎంపీసీ72%, బైపీసీ 100%,
సీఈసీ 40% , ద్వితీయ సంవత్సరంలో-77%,
ఎంపీసీ 83%, సీఈసీ 67%
ఉత్తీర్ణత సాధించారు.

ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ గాలంకి సుమంత్ మాట్లాడుతూ కాలేజీ కి వచ్చి 60% హాజరు ఉన్న విద్యార్థులందరు ఉత్తీర్ణత సాధించారు.
పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులు క్రుంగిపోకుండా సప్లీమెంటరీ కు సిద్ధం అవ్వాలని చెప్పారు. అలాగే మంచి ఉత్తీర్ణత శాతం వచ్చేలా చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. సహకరించినతల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కారంపూడి టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన యరపతినేని పుట్టినరోజు వేడుకలు





జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 13, కారంపూడి.
సీనియర్ నాయకులు, స్నేహశీలి, ప్రజానేత, పేదలపాటి పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాష్ట్ర రాజకీయాల్లో తమ కుటుంబానికి ఒక ప్రత్యేకత సంపాదించుకున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు. పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ఇందిరా గాంధీ బొమ్మ సెంటర్లో టిడిపినాయకులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి అనంతరం పులిహార పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయాల్లో తమ కుటుంబానికి ఒక ప్రత్యేకత సంపాదించుకుని.. ప్రతిపక్ష నాయకులు ఎన్ని పై ఎత్తులు వేసినా. ఎంత ఇబ్బందులకు గురిచేసిన తనను నమ్ముకున్న కార్యకర్తలకు వెన్నంటే ఉంటూ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకోవడమే కాకుండా పేద ప్రజలకి ఎప్పటికీ గుర్తుండిపోయే నాయకుడిగా చెరగని ముద్ర వేసుకున్న ఆయన నీ రానున్న రోజుల్లో మంత్రి హోదాగా చూడాలి అనేది తమ కోరికని.... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయ చతుర్వేదిలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలు దగ్గరతో చల్లగా ఉండాలని కోరుకుంటున్నాను
ఈ సందర్భంగా వారు తెలిపారు
.ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ ,జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల సురేష్ యాదవ్,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు చప్పిడి రాము,మాజీ కో ఆప్షన్ సబ్యులుతండామస్తాన్‌జానీ,బోల్నెడికోటేశ్వరరావు,బ ాలూ నాయక్,కాల్వ పేరయ్య,నాగలక్ష్మి,మహంకాళి శ్రీను,లక్ష్మీనారాయణ,నాగేటిహనుమంతు,సాగినబో యిన నాగరాజు,వెంకట నారాయణ,రాజధాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుడిసెలో పెద్దన్న గా సహపక్తీ భోజన కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ రూపావత్ భాష్య నాయక్



దామరచర్ల మండలం.ఏప్రిల్ 13.(జనసముద్రం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనతో ఇందిరమ్మ రాజ్యం స్థాపన కోసం కృషి చేస్తూ పేద బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ సన్న బియ్యంతో పేదల కడుపు నింపుతున్నారని తాజా మాజీ సర్పంచ్ రూపావత్ భాష్య నాయక్ హర్షం వ్యక్తం చేశారు,మండల పరిదిలోని పుట్టలగడ్డ గ్రామంలో జరిగిన సహపక్తీ భోజన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తాజా మాజీ సర్పంచ్ భాష్య నాయక్ పాల్గొని ఆతిథ్యం స్వీకరించారు,అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభం నుండి ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూనే మరోపక్క విద్య వైద్యం ఉపాదిని అభివృద్ధి చేస్తూ ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలనే ఆలోచనతో ముందుకు వెళుతున్నారని గత ప్రభుత్వంలో దొడ్డు బియ్యంతో పలువురు అక్రమ వ్యాపారాలు చేసి అక్రమార్జన చేయడం జరిగిందని నేడు సన్న బియ్యంతో పేదల కడుపు నింపుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వానికి పుట్టలగడ్డ గ్రామ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు,సన్న బియ్యం కార్యక్రమంతో ప్రతినిత్యం పేదల పక్షాన ఉన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మరియు పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రూపవత్ హరిప్రసాద్ నాయక్,రాములు,డాక్య,జబ్బర్, లాల్,సక్రియ,బాలు,భాష,హర్ష,బిచ్చు,చందు,వినోద్,రంగా తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో జరిగిన మ్రానీ కొమ్మల ఆదివారం





జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం,ఏప్రిల్13
మ్రాణికొమ్మల ఆదివారం తో క్రైస్తవులు పరిశుద్ధ వారములోకి అడుగుపెడతారు.
ఈ దినాన్ని పురస్కరించుకొని సిలువ గురుతు ప్రాంగణమునుండి పునీత పేతురు ప్రధాన దేవాలయము వరకు క్రీస్తును మ్రాణికొమ్మలతో ఆహ్వానిస్తూ ప్రదక్షణ మార్గములోభక్తులు దేవాలయం చేరుకున్నారు. రేవరెండ్ ఫాదర్ జాన్ ప్రకాష్ మరియు సహాయ విచారణ గురువులు పూజబలి అర్పించారు,,క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పూజబలి లో పాల్గొన్నారు,, ,గురువులు విశ్వాసులు అందరికీ మ్రనికోమ్మలను పంపిణీ చేశారు,,

# విజయ ప్రదాత,రక్షణ ఇచ్చే దైవంగా భక్తులతో పూజలను అందుకునే దేవుడు ఆంజనేయుడు





**- ఆంజనేయుడి స్ఫూర్తితో సమాజం ముందుకు వెళితే తప్పక విజయం సిద్ధిస్తుంది**

**- బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(ఏప్రిల్.13) జనసముద్రం న్యూస్

మేడ్చల్ నియోజకవర్గంలోని పోచారం మున్సిపాలిటీ యమ్నంపేట,పీర్జాదిగూడలోని బుద్ధ నగర్,ఘట్కేసర్ మండలంలోని కొర్రెముల మరియు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోని హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సమాజంలోని అనేక ధోరణులకు ఆంజనేయుడి జీవితం ఆదర్శం.సీతమ్మ తల్లి జాడ కనుగొనే సందర్భంలో ఆంజనేయుడికి నిరాశ,నిస్పృహకలిగినప్పటికీవివేకవంతుడైనఆంజనేయుడు తన లక్ష్యాన్ని విడువలేదు.ఆయనను ఆదర్శంగా తీసుకొని నేడు యువత చదువు,ఉద్యోగ ఉపాధి జీవితంలో అదే ఆదర్శాన్ని పుణికిపుచ్చుకుని ముందుకు సాగాలని ఆయన అభిలషించారు.


# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం





యాదాద్రి భువనగిరి జిల్లా (ఏప్రిల్.13)
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ దేశం బాలమని - ముత్యాలు గౌడ్ దంపతుల కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,కొండమడుగు మాజీ సర్పంచ్ కడెం రాజేష్ బాబు,గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్,నాయకులు దేశం శ్రీనివాస్ గౌడ్,పంజాల శ్రీనివాస్ గౌడ్,బండమీద జంగయ్య,పెంటబోయిన రాము,యూత్ కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి,సోమ శివ కుమార్,దేశం విజయ్,తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# అత్యంత వైభవంగా జరిగిన శ్రీదేవి భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవ స్వామి కళ్యాణం



జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 13,
ప్రకాశం జిల్లా, మార్కాపురం పట్టణం.
శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ స్వామి వారి కళ్యాణం అత్యంత వైభవంగా మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్వహించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram